## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953 (1954లోని 2వ చట్టము) యొక్క 10వ పరిచ్ఛేదము సదరు చట్టమునకు గల అనుసూచిలో నిర్దిష్టపరచిన పదవులలో దేనినైనా ఆయన కలిగివున్న కారణముచేత ఆంధ్రప్రదేశ్ శాసనసభ లేదా శాసనపరిషత్తు సభ్యునిగా ఎన్నుకొనబడుటకు లేదా సభ్యునిగా ఉండుటకు అతనిని నిరర్హునిగా చేయబడరాదని నిబంధిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా బోర్డు యొక్క వైస్–ఛైర్మను పదవిని అనుసూచిలో చేర్చబడనందున దానిని అనుసూచిలో చేర్చవలెనని ఇప్పుడు నిర్ణయించడమైనది. అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా బోర్డు యొక్క వైస్–ఛైర్మను పదవిని కలిగివున్న వ్యక్తి భారత సంవిధానపు 191వ అనుచ్ఛేదము క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ లేదా శాసనపరిషత్తు సభ్యునిగా ఎన్నుకొనబడుటకు లేక సభ్యునిగా ఉండుటకు నిరర్హత పొందదు.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 7వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 17, ఆగష్టు 2022వ తేదీన జారీచేయడమైనది.

పై నిర్ణయములను అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

